సంపుటి (Volume) : 68 సంచిక (Issue) : 92
5-4-2026 ఆదివారం
విజయవాడ (Vijayawada)
పేజీలు (Pages) : 10 వెల (Price) : 6.00
Published from: Vijayawada | Guntur | Hyderabad | Kurnool | Rajahmundry | Tirupati | Visakhapatnam | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad
www.prabhanews.com

Estd. 1938
# ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first!

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
Creating Value Cultivating Trust 46 Years
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.in

## ఆరునూరైనా...
# గడువులోగా పనులు



- లక్ష్యానికనుగుణంగా పూర్తి చేయాల్సిందే
- రాజధాని కళకళలాడాలి.. ఇది దేశానికే ఫ్యూచర్ సిటీ
- ఐకానిక్ ముద్ర కన్పించాలి
- కడుతున్నది కేవలం భవనాలు కాదు.. చరిత్రాత్మక నగరం
- ప్రధాని మోడీ ప్రారంభిస్తారు
- పనుల్లో నాణ్యత కీలకం
- ఇసుక, గ్రావెల్ కోసం గ్రీన్‌చానల్
- కొందరు కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం
- వర్షాకాలంలోగా పనులు పూర్తి చేయాలి
- అధికారులు, కాంట్రాక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- రాజధాని పనుల ప్రగతిపై సమగ్ర సమీక్ష
- అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి
- నిర్మాణ సంస్థలదే బాధ్యతని స్పష్టీకరణ
- నిర్లక్ష్యం తగదని హితవు

**ఇదీ పనుల తీరు**

వివిధ దశల్లో రూ.57,821 కోట్ల పనులు

రూ.50,943 కోట్ల విలువైన పనులు గ్రౌండింగ్

20 వేల మంది కార్మికులతో నిరంతర పని

**అమరావతి, ఆంధ్రప్రభ:** అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తిచేసి ప్రధాని మోదీతో ప్రారంభోత్సవం చేస్తామని, ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్‌గా భావించవద్దని, చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా గుర్తెరగాలని స్పష్టం చేశారు. శనివారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధా నిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు ఉండగా,వాటిలో రూ. 50,943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు ఈ సందర్భంగా 3వ పేజీలో...

> దేశానికే ఫ్యూచర్ సిటీగా రాష్ట్ర రాజధాని అమరావతిని తీర్చిదిద్దాలి. ఆరునూరైనా అనుకున్న సమయానికి పనులు పూర్తవ్వాలి. ఎక్కడా నిర్లక్ష్యం పనికిరాదు. జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. అవసరమైతే మ్యాన్‌పవర్‌ను పెంచుకోండి. వర్షాకాలం వచ్చేలోగా పూర్తి చేయాల్సిందే. రాజధాని నిర్మాణంలో ఐకానిక్ ముద్ర కన్పించాలి. పనుల్లో నాణ్యత కీలకం. రాజీపడొద్దు. ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తారు. రాజధాని నిర్మాణం అంటే కేవలం భవనాలు కట్టడం కాదు. ఇదొక అద్భుత అవకాశం. చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వామ్యం పొందడం. చరిత్రలో నిలిచిపోయే అవకాశం. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదు. అలాగే, రాజధాని పనులు చేపట్టిన నిర్మాణసంస్థలు అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వొద్దు. ఏ చిన్న పొరపాటు జరిగినా దుష్ప్రచారం చేసే రాజకీయ పక్షం ఉంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం ఇవ్వొద్దు...

## అభివృద్ధి కోసమే
# రాష్ట్రాల మధ్య పోటీ

- మిగతా విషయాల్లో సుహృద్భావ సంబంధాలు
- కర్నాటకతో ఎప్పుడూ సత్సంబంధాలే
- ఎస్ఎం కృష్ణ హయాంలో గొప్ప పోటీ
- దేవెగౌడ-చంద్రబాబు మధ్య అద్భుత బంధం
- కేంద్రమంత్రి కుమారస్వామి వల్లే విశాఖ ఉక్కును కాపాడుకున్నాం
- చంద్రబాబు కష్టకాలంలో ఇక్కడివారి మద్దతు మర్చిపోం
- కర్నాటకలో రాష్ట్రమంత్రి నారా లోకేష్
- సింధనూరులో సైనిక్ స్కూల్ ప్రారంభం.. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**అమరావతి, ఆంధ్రప్రభ:** అభివృద్ధి విషయంలో ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య ఆరోగ్య కరమైన పోటీ ఉండాలని, అప్పుడే రెండు రాష్ట్రాలూ ముందుకు దూసుకుపోతాయని, కర్నాటకతో అలాంటి పోటీయే ఏపీకి ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. కర్నాటకలో సీఎం ఎస్ఎం.కృష్ణ హయాంలో ఉమ్మడి ఏపీతో అలాంటి పోటీయే ఉండేదని, అప్పుడు సీఎంగా చంద్రబాబు ఉన్నారని లోకేష్ గుర్తు చేశారు. పెద్దపెద్ద కంపెనీలను తమతమ రాష్ట్రాలకు రప్పించుకునేందుకు 3వ పేజీలో...





## మిగిలింది 48 గంటలే..
# హోర్ముజ్‌ను తెరవకపోతే ప్రళయమే!

- బుషెహర్ అణుకేంద్రంపై దాడులు
- రెండు పెట్రోకెమికల్ ప్లాంట్లపైనా బాంబులు
- రేడియేషన్ లీకేజీ లేదని వెల్లడి
- యూఎస్‌ను దెబ్బకొట్టామన్న ఇరాన్
- 24 గంటల్లో 3 యుద్ధవిమానాలు కూల్చేశామని వెల్లడి

7

**సమయం మించిపోతోంది జాగ్రత్త**

ఒప్పందానికి రావాల్సిందే లేదా ప్రత్యక్ష నరకం చూపిస్తాం ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

## ఇంధన భద్రతకు
# భరోసా

- ఇరాన్ నుంచి చమురు దిగుమతులు మొదలు
- ఏడేళ్ల తర్వాత కీలక పరిణామం
- ధ్రువీకరించిన కేంద్రప్రభుత్వం
- యుద్ధం నేపథ్యంలో ఆంక్షల సడలింపు
- ఈనెల 19వరకు గడువు



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి :** భారత దేశంలోని రిఫైనరీలు ఇరాన్ నుంచి ముడి చమురు దిగుమతులను తిరిగి ప్రారంభించాయి. మే 2019 తర్వాత ఇదే మొదటి కొనుగోలు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సరఫరా అంతరాయాల నేపథ్యంలో అమెరికా తాత్కాలికంగా విధించిన ఆంక్షల సడలింపు ఇందుకు తోడ్పడిం ది. ఇరాన్ నుంచి ముడి చమురు దిగుమతుల పునః ప్రారంభాన్ని చమురు మంత్రిత్వ శాఖ ధృవీకరిం చింది. అమెరికా ప్రభుత్వం విధించిన ఆంక్షల నుంచి లభించిన తాత్కాలిక 30 రోజుల సడలింపు ఈ దిగుమతులక ు మార్గం సుగమం చేసింది. ఈ తాత్కాలిక సడలింపు ఏప్రిల్ 19 వరకు అమలులో ఉంటుంది. మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘర్షణల వల్ల అంతర్జాతీయంగా పెరిగిపోతున్న చమురు ధరలను నియంత్రిం చడమే ఈ సడలింపు ముఖ్య ఉద్దేశ్యం. అయితే, ఈ సడలింపు ద్వారా మార్కెట్లోకి కొత్తగా ఉత్పత్తి అయ్యే చమురు కాకుండా, ఇప్పటికే రవాణాలో ఉన్న చమురు మాత్రమే అనుమతించబడుతుంది. ఈ సడలింపు ద్వారా సుమారు 140 మిలియన్ బ్యారెల్స్ ఇరాన్ చమురు మార్కెట్లోకి రావడానికి అవకాశం ఉంది. మధ్యప్రాచ్య ఉద్రిక్తతల కారణంగా బ్రెంట్ క్రూడ్ ధరలు ఇటీవలే సుమారు 39 శాతం పెరిగాయి. ఇరాన్ నుంచి చమురు దిగుమతులను పునఃప్రారంభించడం, భారతదేశం యొక్క ఇంధన భద్రతా వ్యూహంలో ఒక కీలకమైన అడుగు. అయితే, ఆర్థిక, బ్యాంకింగ్ ఆంక్షలు ఇంకా ముఖ్యమైన అడ్డంకులుగానే ఉన్నాయి. భారతదేశం తన ఇంధన భద్రత కోసం 40కి పైగా సరఫరాదారుల నుంచి దిగుమతులు చేసుకుంటూ, ఏ ఒక్క ప్రాంతంపై ఎక్కువగా ఆధారపడకుండా జాగ్రత్త పడుతోంది. రష్యా, అమెరికా 2వ పేజీలో...



## ఎల్డీఎఫ్‌కు కౌంట్‌డౌన్!

9

**కేరళలో ఇక నిష్క్రమణే**

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- భాజపాకు మహిళ, యువత మద్దతు అపూర్వం
- కమలం విజయం ఖాయం
- కేరళ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోడీ

## గెలుపే లక్ష్యంగా
# దేవభూమిలో కూటముల పోరు

**యూడీఎఫ్‌కు అగ్ని పరీక్ష.. ఎల్డీఎఫ్ కొత్త చరిత్ర?**



## ఎల్డీఎఫ్,ఎన్డీయే కోవర్ట్ డీల్!

9

- మైనార్టీలపై దాడి చేస్తున్నవారితో విజయన్‌కు సంబంధాలు
- ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనుక అదృశ్య హస్తం.. అది విద్వేషాన్ని వ్యాపింపజేస్తోంది
- కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

- హోరా హోరీగా ప్రచారం
- హ్యాట్రిక్‌పై సీఎం పినరయి విజయన్ ధీమా
- గ్రూప్‌ల లడాయితో మునుగుతున్న హస్తం
- కాంగ్రెస్ కూటమికి సవాల్‌గా మారిన ఎన్నికలు
- 1980 నుంచి రెండు కూటముల మధ్యే పోరు
- హిందూ ఓటర్లపై కాషాయపార్టీ గురి
- బలం పెంచుకునేందుకు ప్లాన్



**న్యూ ఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో :** కేరళ రాష్ట్రం పేరు కేరళంగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారం సైతం మారుతోంది. కొన్ని దశాబ్దాలుగా ద్వితీ యంగా సాగిన పోటీ ఇప్పుడు త్రిముఖంగా మారుతోంది. కాంగ్రెస్, కమ్యూ నిస్టుల మధ్య బీజేపీ సైతం ఎదిగేందుకు ఆరాట పడు తోంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో కేరళంను బీజేపీ నేతలు టార్గెట్ చేశారు. ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయి నుంచి నిర్వహిస్తోంది. అధికారంలోకి వచ్చేంత అవకాశం లేకున్నా, భవిష్యత్‌లో పార్టీ బలోపేతం దిశగా, 9వ పేజీలో...

## రసవత్తరం... అరవ పాలిట్రిక్స్!



- డీఎంకే, బీజేపీతో పొత్తుకు టీవీకే దూరం
- ఒంటరిగా బరిలోకి దిగిన దళపతి విజయ్
- ద్రవిడవాదంతో పాటు స్థానికత నినాదం
- అధికారం తమదేనంటున్న డీఎంకే
- విజయ్ చీల్చే ఓట్లపై అన్నా డీఎంకే ఆశలు
- బీజేపీ వ్యూహాలను తిప్పికొడుతున్న డీఎంకే

9

## 40 వేల కోట్లతో రాయలసీమలో హార్టికల్చర్ హబ్

- రాష్ట్ర ఆదాయం రు.2.34 లక్షల కోట్లు
- అప్పులతో కలిపి బడ్జెట్ రు.3.32 లక్షల కోట్లు
- రాబడిలో 99 శాతం జీతభత్యాలు, పెన్షన్లకే
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కృషి
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వివరణ

2




## పర్యాటకానికి మహర్దశ
# రూ.915 కోట్లతో 9 భారీ ప్రాజెక్టులు!

- కేంద్ర పథకాల్లో చేర్చాలంటూ ప్రతిపాదనలు
- వాటితోపాటు డీపీఆర్‌లు సమర్పణ
- ఒడిశాలో జరిగే సమావేశంలో తుది ఆమోదం?

**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్ర పర్యాటక రంగం బలోపేతం వైపు ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఇన్వెస్టర్ల ఫ్రెండ్లీ వాతావరణంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండగా..మరో వైపు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఐకానిక్ పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక సర్క్యూట్ల అభివృద్ధిపై దృష్టిసారించింది. ఇందుకోసం రూ.915 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది ప్రాజెక్టులకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)లను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. తొందరలోనే ఒడిశా రాజధాని భువనేశ్వర్ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిం చనున్న ఉన్నతస్థాయి చర్చా వేదిక (చింతన్ శిబిరం)లో ఈ ప్రాజెక్టులకు తుది ఆమోదం లభించే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించారు. పర్యాటక రంగం బలోపేతంతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. ఇందులో భాగంగా కొత్త పర్యాటక పాలసీలో పలు మార్పులు చేసి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నారు. పర్యాటక రంగానికి పర్యాటక హోదా ఇవ్వడం ద్వారా పెట్టుబడుదారులకు ప్రభుత్వం పలు రాయితీలు కలిపిం చింది. విశాఖ కేంద్రంగా నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ఇన్వెస్టర్లు పర్యాటక రంగం వైపే మొగ్గు చూపడం ఇందుకు నిదర్శనం. ఓ వైపు పెట్టుబడులను 2వ పేజీలో...

## అమరావతి పేరుతో అంతులేని దోపిడీ

- దీనినే వ్యతిరేకిస్తున్నాం.. రాజధానిని కాదు
- ప్రజల సమస్యలు గాలికి
- ప్రత్యేకహోదా ఏమైంది?
- రైతులకోసమే మావిగన్ మాట
- శాసనమండలి విపక్షనేత బొత్స

3

ఆంధ్రప్రభ వాట్సాప్ చానల్
న్యూస్ కోసం.. స్కాన్ చేయండి
వార్తలన్నీ పూర్తిగా ఉచితం
epaper.prabhanews.com
ఆంధ్రప్రభ ANDHRA PRABHA
ఆంధ్రప్రభ WEB